వైఎస్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

● వైఎస్ వర్ధంతి సభలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం చీమకుర్తిలోని బూచేపల్లి కల్యాణ మండపం, పోలీస్ స్టేషన్ వద్ద నున్న వైఎస్ విగ్రహాలకు నివాళులర్పించిన కార్యక్రమంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డితో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి మేరుగు నాగార్జున ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి గుర్తు చేసుకున్నారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు గజమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నం శ్రీధర్‌బాబు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ చీమకుర్తి పట్టణ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఎస్.మాణిక్యం, కౌన్సిలర్‌లు బీమన వెంకట్రావు, పాటిబండ్ల గంగయ్య, సోమా శేషాద్రి, తప్పెట బాబూరావు, బడే అయ్యపరెడ్డి, తెల్లమేకల గాంధీ, ఆముదాలపల్లి రామబ్రహ్మం, మేకల యల్లయ్య, చీదర్ల శేషు, పాటిబండ్ల అశ్వద్ధామ, ఏలూరి సురేష్, కూరాకుల సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మహానేతకు నివాళులు

మద్దిపాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున మండల కేంద్రంలోని నటరాజ కళా కేంద్రం వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కష్టం తెలిసిన వైఎస్ఆర్ వారి కోసం 108, ఆరోగ్య శ్రీ పథకాలను ఏర్పాటు చేసి ఎందరో ప్రాణాలు నిలబెట్టారన్నారు. రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా ఆయన పరిపాలన చేశారన్నారు. అనంతరం మధ్యాహ్నం వెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి హాజరయ్యారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు మేరుగు చందన్ నాగ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వాకా కోటిరెడ్డి, పార్టీ నాయకులు మోరబోయిన సంజీవరావు, లక్ష్మీ నారాయణ, పైడిపాటి వెంకట్రావు పల్లపాటి అన్వేష, నారా విజయలక్ష్మి కాకర్లపూడి రజని, మన్నం సంధ్య, కంకణాల సురేష్, బొమ్మల రామాంజనేయులు, నాదెండ్ల మహేష్, పైనం ప్రభాకర్, మండవ చిన్న అప్పయ్య, మద్దినేని శ్రీకాంత్, సుబ్బారెడ్డి, సత్యారెడ్డి, విష్ణువర్ధన రాజు, కాకుమాను శశికుమార్, గద్దె జాలయ్య, కార్తీక్ రెడ్డి, శ్రీనివాసరాజు, డొక్కా సింగయ్య, బుర్ల సుబ్బయ్య, మస్తానమ్మ, జయమ్మ తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


చీమకుర్తిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగు నాగార్జున

జోహార్ వైఎస్సార్..

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): మండలంలోని వాడ వాడలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సంతనూతలపాడులో మండల పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి మేరుగు నాగార్జున పాల్గొని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, ఎంపీపీ బీ విజయ నాగేశ్వరరావు, దుంపా యలమందరెడ్డి, టీ రాగమ్మ, దర్శి నాగమణి, సీతమ్మ, పీ శైలజ, సుజాత, కృష్ణారెడ్డి, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి మండలంలో..

చీమకుర్తి రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమాల్లో సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగు నాగార్జున పాల్గొన్నారు. దేవరపాలెం, ఇలపావులూరు, బండ్లమూడి, తొర్రగుడిపాడు గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

☛ బండ్లమూడి, తొర్రగుడిపాడు గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగు నాగార్జున పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బండ్లమూడిలో గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు యన్నం శేషురెడ్డి, చీదర్ల శేషు, ఎంపీటీసీ యన్నం విజయలక్ష్మి, గోపిరెడ్డి బాలవెంకారెడ్డి, ఓబులరెడ్డి, వంకాయల బ్రహ్మారెడ్డి, ప్రసాదరెడ్డి, సుధాకరరెడ్డి, నారాయణరెడ్డి, వేల్పుల నాగేశ్వరరావు, కొనికి సుబ్రహ్మణ్యం, టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేర్నమిట్టలో..

సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట లో మంగళవారం రాత్రి వైఎస్సార్ విగ్రహాలకు 41వ డివిజన్ కార్పొరేటర్ కత్తినేని మహాలక్ష్మి కుమారుడు విజయభాస్కర్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు కత్తినేని చెంచురామిరెడ్డి తదితరులు నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కత్తినేని శ్రీనివాస్ రెడ్డి, సూరం నాగేశ్వర్ రెడ్డి, మచ్చా వెంకటేశ్వర్ రెడ్డి, బలిజేపల్లి కృష్ణారెడ్డి, బి.సుబ్బారెడ్డి, వాకా సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు గొడుగు కాలేశా, వైఎస్సార్ సీపీ నాయకులు పల్లెపాటి రామారావు, రావూరి శ్రీనివాస్ రెడ్డి, గాజుల ఆంజనేయులు, ఆలూరు వెంకటేశ్వర్లు, తేళ్ల అనిల్ కుమార్, బోడెంపూడి శ్రీనివాసరావు, బోయల్లా నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

☛ ఇలపావులూరులో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి మేరుగు నాగార్జున పాల్గొని వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు యన్నం శేషురెడ్డి, చీదర్ల శేషు, మాజీ ఎంపీటీసీ జీ ఓబులరెడ్డి, సర్పంచ్ పులి రమణమ్మ రత్తయ్య, కోనేటి సుబ్బు, చందు, వాసు, పులి హరిబాబు, కోటేశ్వరరావు పాల్గొన్నారు

☛ దేవరపాలెంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జీ ఓబులరెడ్డి, నల్లపు శ్రీనువాసరెడ్డి, వంజా సుబ్బారావు, పీ ఎర్రపురెడ్డి, పి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా వైఎస్సార్‌కు నివాళులు

నాగులుప్పలపాడు: పేదల పెన్నిధి, మహానేత డా.వైఎస్సార్ 16వ వర్ధంతి కార్యక్రమం మండల వ్యాప్తంగా నిర్వహించారు. గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. మండల కేంద్రం నాగులుప్పలపాడులోని బస్టాండ్ కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగ నాగార్జున మండల నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహనికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నలమలపు కృష్ణారెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు మారెళ్ళ బంగారు బాబు, కంచర్ల సుధాకర్, మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, మేరుగు నాగ్ చంద్, పాలడుగు రాజీవ్, కాట్రగడ్డ శ్రీనివాసరావు, కోయి హనుమయ్య, మండల యూత్, బీసీ సెల్, వ్యవసాయ విభాగం అధ్యక్షుడులు ఇమ్మిశెట్టి బాలకృష్ణ, పాదర్తి శివ, తగిరిశ సుబ్బారావు, సర్పంచ్ లు ఘట్టమనేని అశోక్, మందా హెప్సీ రాణి, ఎంపీటీసీ సంతోష్, కాటూరి ఆదియ్య, మాదాసు రాంబాబు, గండు వెంకట్రావు, మోహనరావు, చంద్రయ్య, గెపిరెడ్డి, కిషోర్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మద్దిపాడు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున


ఇలపావులూరులో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున


సంతనూతలపాడులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేరుగు నాగార్జున


తొర్రగుడిపాడులో వైఎస్సార్ చిత్రపటానికి పూలతో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు


బండ్లమూడిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున


పేర్నమిట్టలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


నాగులుప్పలపాడు కూడలిలో వైఎస్సార్‌కు నివాళులర్పించిన మేరుగు నాగార్జున, నాయకులు


అమ్మనబ్రోలులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వినాయక ఊరేగింపులో ఎమ్మెల్యే బూచేపల్లి


వినాయకుడి విగ్రహం ఊరేగింపులో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

చీమకుర్తి: చీమకుర్తి రెడ్డి బజార్‌లో స్థానిక భక్తులు ఏర్పాటు చేసిన వినాయకుడి ఊరేగింపులో మంగళవారం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు. స్వామి వారికి పూజలు నిర్వహించి ఆశీర్వాదాలను స్వీకరించారు. అనంతరం ఊరేగింపులో స్థానిక భక్తులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన


సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎక్స్‌పర్ట్స్

ఒంగోలు సిటీ: ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. నేషనల్ సెక్యూరిటీ డేటా బేస్‌కు చెందిన ఎక్స్‌పర్ట్స్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకాశం జిల్లా సైబర్ క్రైమ్ చీఫ్ కౌన్సిలర్ కె.ప్రదీప్, బాపట్ల జిల్లా సైబర్ క్రైమ్ చీఫ్ కౌన్సిలర్ విద్యార్థులకు ఏపీకే ఫైల్స్, ఓటీపీ పుల్లింగ్, బెట్టింగ్ యాప్స్ మోసాల గురించి వివరించారు. వాట్సాప్, ఇన్‌స్టా, ఫేస్ బుక్, మన బ్యాంకు ఖాతాలు, ఆధార్ డేటా తదితర ముఖ్యమైన డేటా చోరీకి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం అనేక మోసాలకు పాల్పడుతున్నారని, వాటి నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం డేటా సెక్యూరిటీకి సంబంధించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయనమని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అన్నారు. కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంతరావు, ఎస్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణ, సీఎస్ఈ హెచ్‌వోడీ డాక్టర్ బుజ్జిబాబు పాల్గొన్నారు.

ఎస్ఎన్‌పాడు ఇన్‌చార్జి ఎస్ఐగా సైదులు

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): సంతనూతలపాడు ఇన్చార్జి సబ్ ఇన్‌స్పెక్టర్ గా మద్దిపాడు ఎస్సై జీ వెంకట సైదులును నియమించారు. ఆమేరకు ఎస్పీ ఏఆర్.దామోదర్ ఉత్తర్వులిచ్చినట్లు ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ బాబు పేర్కొన్నారు. సంతనూతలపాడు పోలీస్ స్టేషన్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్ బాబు పదిహేను రోజులు పాటు సెలవులో ఉన్నారన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

కొత్తపట్నం: మండలంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఏవో జి.కిషోర్‌బాబు, ఎస్సై వేముల సుధాకర్‌బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు స్టాకు రిజిస్టర్, బిల్ బుక్స్, గోడౌన్‌లో ఉన్న ఎరువుల నిల్వలు పరిశీలించారు. షాపు లైసెన్సు, వివిధ కంపెనీల ఓ ఫారాలను పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బండ్లమూడిలో గణపతి పూజలో మేరుగు


బండ్లమూడిలో గణపతి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్: బండ్లమూడి గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి పూజలో సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి మేరుగు నాగార్జున పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు యన్నం శేషురెడ్డి, చీదర్ల శేషు, ఎంపీటీసీ యన్నం విజయలక్ష్మి, గోపిరెడ్డి బాలవెంకారెడ్డి, ఓబులరెడ్డి, వంకాయల బ్రహ్మారెడ్డి, ప్రసాదరెడ్డి, సుధాకరరెడ్డి, నారాయణరెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డీజేలను నియంత్రించిన పోలీసులు

కొత్తపట్నం: వినాయక చవితి సందర్భంగా ప్రజల ఇష్టపకారమే పోలీసులు డీజేలను పూర్తిస్థాయిలో నియంత్రించారు. గ్రామస్తులు వారిని అభినందించారు. వివరాలు.. కొత్తపట్నం మండలానికి చెందిన డి.వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డిలు కొంతమంది గ్రామస్తులతో కలిసి గత నెల 25న కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్‌లో ధ్వని కాలుష్యం నియంత్రించాలని అర్జీ ఇచ్చారు. డీజేలతో శబ్ద కాలుష్యంతో ఎంతో మంది అనారోగ్యానికి గురువుతున్నారని, గుండె జబ్బులు ఉన్న వారు మరణిస్తున్నారని, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. ఈ విధంగా నెల పాటు వినాయక నిమజ్జనాలు, ఊరేగింపులు జరుగుతాయని, ఈ సందర్భంగా కొందరు డీజేలను ఏర్పాటు చేస్తారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సై వేముల సుధాకర్‌బాబు ముందుగా డీజేల యజమానులను పిలిపించి వారికి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. డీజేల సౌండ్ ఎక్కువ పెడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినాయక విగ్రహాల కమిటీ సభ్యులను కూడా పిలిపించి ఐదు రోజుల్లోపే నిమజ్జనాలు చేయాలని, మందులు పేల్చడం, ఎక్కువ శబ్దాలు పెట్టి ఊరేగింపులు చేయకూడదని సూచించారు. ఒంగోలు నుంచి వచ్చే డీజే వాహనాలను ఊరు బయటే నిలుపదచేయించి వినాయక విగ్రహాలు మాత్రమే అనుమతించారు. ఈ విధంగా డీజేలను అదుపు చేసి ధ్వని కాలుష్యాన్ని నియంత్రంచడంలో ఎస్సై కీలకపాత్ర పోషించారు. దీంతో గ్రామస్తులు ఆయన్ను అభినందించారు.

శ్రీరాం బాల సంస్కార కేంద్రం సేవలకు సలాం

ఒంగోలు టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శ్రీరాం బాల సంస్కార కేంద్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి కిశోర్‌బాబు కొనియాడారు. మంగళవారం నగరంలోని సత్యనారాయణపురం, ఇస్లాంపేట ప్రభుత్వ పాఠశాలల్లో శ్రీరాం బాల సంస్కార కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కొత్తపట్నం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారని, శ్రీరాం సేవల్లో తాను కూడా భాగమైనందుకు సంతోషంగా ఉందన్నారు. శ్రీరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ పల్లెపాలెంలో తొలుత శ్రీరాం బాల సంస్కార కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని, అరకొర సౌకర్యాలతో ఉండే పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమన్నారు. స్త్రీ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ చాపల శాంతాకుమారి మాట్లాడారు.

వాడవాడలా రాజన్న వర్ధంతి సభలు


చర్చి సెంటర్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న బత్తుల బ్రహ్మానందరెడ్డి, చుండూరి రవిబాబు


ఇస్లాంపేట వద్ద..


ఉమా మనోవికాస కేంద్రంలో...


కొత్తపట్నం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


మినీస్టేడియం ఎదుట వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న బత్తుల బ్రహ్మానందరెడ్డి, చుండూరి రవిబాబు

ఒంగోలు టౌన్: మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సభలు నగరంలోని అనేక డివిజన్లలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రాజన్న సంస్మరణార్థం నిరుపేదల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. మానసిక వికలాంగులకు పండ్లు పంచిపెట్టారు. రాజన్న సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు వర్ధంతి సభ ప్రారంభమైంది. నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగ నాగార్జునలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహానేత రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి చర్చి సెంటర్లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరంలోని బలరాం కాలనీ, ఇస్లాంపేట, ఉమా మనో వికాస కేంద్రం, శ్రీరాం కాలనీ, గాంధీనగర్, 45,47,49 డివిజన్లలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు పాల్గొన్నారు. నగరంలోని 3వ డివిజన్ బలరాం కాలనీలో డివిజన్ అధ్యక్షుడు గున్నా అమర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నా, దార్ల పవన్, ఖాదర్‌బాషా, సుజాత పాల్గొన్నారు. 4,5 డివిజన్ల నాయకుల ఆధ్వర్యంలో ఇస్లాంపేటలో వర్ధంతి నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 4వ డివిజన్ అధ్యక్షుడు షేక్ రఫీ, నగర మైనారిటీ అధ్యక్షుడు షేక్ చాంద్‌బాషా, 5వ డివిజన్ అధ్యక్షుడు కొణికి రోశయ్య, 7వ డివిజన్ అధ్యక్షుడు షేక్ జఫ్రుల్లా, షకీల్, కరీముల్లా, అల్తాఫ్, జబీ, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నగరంలోని 15వ డివిజన్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు వీసం బాలకృష్ణ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆనం శ్రీనివాస రెడ్డి, ప్రచార విభాగం నగర అధ్యక్షుడు పిగిలి శ్రీను పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, జిల్లా పార్టీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందా రెడ్డి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్లా సుబ్బారావు హాజరయ్యారు. గాంధీనగర్‌లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీనగర్‌లో పేదలకు అన్నదానం చేశారు. కో ఆప్షన్ మెంబర్ రషీదా, కేబుల్ మూర్తి, అంజిరెడ్డి, జయరామిరెడ్డి, జీవీఆర్ పాల్గొన్నారు. 43వ డివిజన్ శ్రీరాం కాలనీలో స్థానిక నాయకులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. 44వ డివిజన్‌లో ఉమా మనోవికాస కేంద్రంలో వైయస్సార్ వర్ధంతి నిర్వహించారు. కేంద్రంలోని మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. డివిజన్ అధ్యక్షుడు మాల్యాద్రిరెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. 45వ డివిజన్ సెయింట్ జోసఫ్ ఎదురుగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కర్పొరేటర్ వెన్నపూస కుమారి, వెన్నపూస వెంకటేశ్వరరెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, భూమిరెడ్డి రమణమ్మ పాల్గొన్నారు. 47,49 డివిజన్ల అధ్యక్షులు సుబ్బయ్య, నాగరాజు ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చుండూరి రవిబాబు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం రావాలని, జగనన్న ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నగర అధ్యక్షుడు కఠారి శంకర్, మహిళా నాయకులు భూమిరెడ్డి రమణమ్మ, సన్నపురెడ్డి రమణమ్మ, పేరం ప్రసన్న, గోనెల మేరి, వడ్లమూడి వాణి, డివిజన్ నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి వైఎస్సార్

కొత్తపట్నం: సంక్షేమ పథకాల సారథి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి.. అని వైఎస్సార్ సీపీ నాయుకులు కొనియాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అల్లూరు, ఆలూరు, గాదెపాలెం, గుండమాల, మోటుమాల, పాదర్తి, రంగాయపాలెం, కె.పల్లెపాలెం, కొత్తపట్నం, గమళ్లపాలెం, రాజుపాలెం, ఈతముక్కల, మడనూరు, సంకువారిగుంట గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈతముక్కల ఎంపీటీసీ సభ్యుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం జోనల్ ప్రెసిడెంట్ ఆళ్ల రవీంద్రరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలను గుర్తించి 108 అంబులెన్స్ ఏర్పాటు చేసి ఎన్నో ప్రాణాలను కాపాడిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి..అని గుర్తు చేశాడు. మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు విద్య, వైద్య, రాజకీయ రంగాల్లో సమానత్వం కల్పించిన వ్యక్తి వైఎస్సార్.. అని కొనియాడారు. పార్టీ సీనియర్ నాయకుడు వీరేపల్లి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి మొట్టమొదటిగా ఉచిత విద్యుత్ మీద సంతకం పెట్టారని గుర్తు చేశారు. కొత్తపట్నం గ్రామ పార్టీ అధ్యక్షుడు తంబి వెంకటేష్, తంబి కాంతారావు, సర్పంచ్‌లు కొడూరి గోపి, పూనూరి మాధవి, గాదె సుబ్బారెడ్డి, నంబూరి సూర్యనారాయణ, కారాని జయరావు, వి.ఆనందరావు, కట్టా సౌందర్య, గాలి స్వరూప, కోటేశ్వరరావు, కె.పోలమ్మ, మేడికొండ సునీత, ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, తంబి వెంకటేశ్వర్లు, ద్వారం నాగరాజు, ఎం.సుధాకర్ రెడ్డి, తాత శ్రీనివాసులు, టి.చక్రవర్తి, బి.ప్రమోద్‌రెడ్డి, కసుకుర్తి శ్రీనివాసులు, ఈతముక్కల గ్రామ పార్టీ అధ్యక్షుడు పఠాన్ నజీర్, యూత్ అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు, బందారు సుబ్బారావు, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ, మాకాని వెంకటేశ్వర్లు, అద్దూరి పుల్లమ్మ, ఎం.సీమియోను, నరసారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బాజీ, శివారెడ్డి, రామలింగారెడ్డి, వెంకారెడ్డి, మూగా బాలాజీ ద్వారం మురళి, గాలి మునలారెడ్డి పాల్గొన్నారు.


కరవది అంబేద్కర్ నగర్‌లో..

ఒంగోలు సిటీ: ఒంగోలు మండల పరిధిలోని కరవది అంబేద్కర్ నగర్‌లోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి ఒంగోలు మండల అధ్యక్షుడు మన్నే శ్రీనివాసరావు, నాయకులు పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. జోహార్ వైఎస్సార్..అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వాకా ప్రసన్నకుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మేడికొండ కోటేశ్వరరావు, మిడసల కృష్ణ, దేవకుమార్, దార్ల బాబూరావు, గద్దల విజయ్, కోటు వెంకట్రావు, నరేష్, సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.